




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

శనివారం | 26 జులై 2025

పేజీలు 8






# రాయచోటి కేంద్రంగా రేషన్ మాఫియా






జిల్లాలో అన్ని ప్రాంతాల నుండి రాయచోటిలో నిలువ

-చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

-రేషన్ మాఫియాకి అన్ని విధాల అన్నదండలు అందిస్తున్నారని విమర్శలు

-రేషన్ బియ్యం ఇతర రాష్ట్రాలకు





ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎంత ఉదాసీనంగా వ్యవహరిస్తున్న, తాము భారీ ధరకు కొనుగోలు చేసి ప్రజలకు రేషన్ షాపుల ద్వారా అతి తక్కువ రేటుకు బియ్యం అందిస్తున్న, మెజారిటీ ప్రజలు ఆ రేషన్ బియ్యాన్ని వండుకోకుండా అమ్ముకునేందుకే మొగ్గు చూపిస్తుండడంతో ఇదే అతనుగా రేషన్ మాఫియా వారి నుండి కొనుగోలు చేస్తూ లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారు. ఈ రేషన్ మాఫియా కు ప్రజల నిర్లక్ష్యం కలిసి వచ్చి కలిసి వచ్చి వరంగా మారి అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కేంద్రంగా భారీ రేషన్ వ్యాపారం కొనసాగుతుందనీ భారీగా విమర్శలు వస్తున్నాయి,,,

## నెల నెల భారీ లోడ్లు తరలింపు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఉచితంగా వస్తే ఏదైనా చులకనే అనే సామెత లాగా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పథకాలు ప్రజలకు అవసరం లేకున్నా పొందుతూ ప్రభుత్వ ఉన్నత ఆశయాలను తుంగలోకి తొక్కేలా వ్యవహరిస్తున్నారు. ఈ వ్యవహారాలను ఆసరాగా తీసుకొని అన్నమయ్య జిల్లాలో రేషన్ మాఫియా రెచ్చిపోతుంది. ఎంతలా అంటే అన్నమయ్య జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, అన్ని మండల కేంద్రాలలో ధైర్యంగా వీధి వీధి తిరుగుతూ ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకొని రేషన్ బియ్యం ను ప్రజల నుండి కొనుగోలు చేస్తూ ఆ బియ్యాన్ని జిల్లా కేంద్రంలో డంపింగ్ చేస్తూ నెలలో అనేకమార్లు ఇతర రాష్ట్రాలకు ఈ బియ్యాన్ని తరలించి భారీగానే సంపాదిస్తున్నారని సమాచారం. ఇంటి వద్ద కొనేది ఒక రేటు, అక్కడినుండి రాయచోటికి తరలించి మరో రేటు, ఇతర రాష్ట్రాలకు మరో రేటు కు అమ్ముతూ రేషన్ బ్లాక్ మార్కెట్ ను జోరుగా కొనసాగిస్తున్నారు. ప్రతిరోజు మీ తంతు జిల్లా కేంద్రంలో అన్ని గ్రామాలలో జరుగుతుంటే జోరుగా బ్లాక్ మార్కెట్ తరలిపోతుంటే కొందరు తెలిసి తెలిసినా తెలియనట్లు వ్యవహరిస్తూ రేషన్ మాఫియాకు సంపూర్ణ మద్దతు అందిస్తున్నారని విమర్శలు జోరుగా వినిపిస్తున్నారు.

**రాయచోటి కేంద్రంగా అతనే కింగ్ మేకర్,,**

మిగతా 2లో

# నిన్న పర్యటన నేడు పరిష్కారం

-సమస్య మీద పరిష్కారం మాది,,,

-ఒక్కరోజులో సమస్యలకు పరిష్కారం,,,

-చమర్తి జగన్మోహన్ రాజుకు ధన్యవాదాలు తెలియజేసిన ఎనిమిదో వార్డు ప్రజలు

**రాజంపేట, మేజర్ న్యూస్:** సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వంలో నాయకులు ఎంత నిబద్ధతతో పని చేస్తారు అనేది మరోసారి నిరూపితమయింది. గురువారం నాడు తొలి అడుగు కార్యక్రమంలో వార్డులలో ఉన్న సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించి తగినవి శుక్రవారం నాడే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందుతున్నారు. సూపర్ పాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాజంపేట పట్టణ పరిధిలోని ఎనిమిదో వార్డులో గురువారం పర్యటించిన రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్ రాజు దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను ఒక్కరోజు తిరగకముందే పరిష్కరించడం పట్ల ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా తమ ప్రాంతంలో ఉన్న సమస్యలను ఎవరూ పట్టించుకోలేదని, కానీ గురువారం తొలి అడుగు కార్యక్రమంలో మా ప్రాంతానికి వచ్చిన జగన్మోహన్ రాజు గారికి సమస్యలు తెలియజేయడం జరిగిందని, శుక్రవారం నాడు తమ ప్రాంతంలో కరెంటు పోల్ సమస్యను పరిష్కరించడంతోపాటు, కాలువలను శుభ్రం చేసి తమ సమస్యను పరిష్కరించారని అందుకు తాము ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వార్డు ప్రజలు తెలియజేశారు. గత పది ఏళ్లుగా ఎంతోమంది నాయకులను తమ సమస్యల పరిష్కరించమని కోరామని, అయితే గురువారం నాడు మా వార్డు సమస్యలు తెలుసుకునేందుకు వచ్చిన పార్లమెంట్ అధ్యక్షులకు సమస్యలు తెలియజేసిన వెంటనే స్పందించి పరిష్కరించడం తమకు చాలా ఆనందంగా ఉందని వారు తెలియజేశారు.



# అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన ఎజెండా

-సంక్షేమమే మొదటి ప్రాధాన్యత,,

-మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

-అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

-రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట,మేజర్ న్యూస్:** అభివృద్ధి ప్రధాన ఏజెండాగా, సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా, మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా, అర్హులందరికీ పథకాలు అందించేలా కూటమి ప్రభుత్వ పాలన కొనసాగుతుందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం రాజంపేట మండలం శేషమాంబపురం గ్రామపంచాయతీ పాపరాజుగారి పల్లెలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పాల్గొన్నారు. తెలుగు తమ్ముళ్లతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అయినా సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలను వారికి తెలియ జేస్తూ పింఛన్లు,



మిగతా 2లో

## ఆదర్శ పాఠశాలకు పైప్ లైన్ మంజూరు



తంబళ్లపల్లె,మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలం పరసతోపు పంచాయితీ మోడల్ స్కూల్ సమీపంలోని కాలనీకి పైప్ లైన్ మంజూరైనట్లు ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ వినోద్ కుమార్ తెలిపారు. తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి సూచనలతో పలు గ్రామాలలో ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో పైప్ లైన్ పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం ఆయన మోడల్ స్కూల్ కాలనీలో పైప్ లైన్ పనులకు శ్రీకారం చుట్టారు. మండలంలోని తాగునీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో తాగునీటి బోర్లతో పాటు పైప్ లైన్ పనులు శరవేగంగా పూర్తి చేయనున్నట్లు చెప్పారు.

## కంచె వేయడం బౌద్ధుల ఆత్మగౌరవంపై దాడి

### - ఆగస్టు 9న దీనిపై తాడోపేడో తేల్చుకుంటాం

### - అల్ ఇండియా భిక్కు సంఘం హెచ్చరిక



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : బుద్ధునికొండలో బుద్ధుడి విగ్రహానికి అధికారులు కంచె ఏర్పాటు చేసి, బుద్ధవిహారకు వెళ్లే దారిని మూసి వేయడంపై అల్ ఇండియా భిక్కు సంఘం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సమన్వయకర్త భంతే సద్ధారక్షిత ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని బౌద్ధుల ఆత్మగౌరవంపై జరిగిన దాడి పరిగనిస్తామని, బౌద్ధ భిక్షువులు, బౌద్ధాభిమానులు ఆగస్టు 9న మదనపల్లెకు తరలివచ్చి, బుద్ధునికొండలో జరుగుతున్న దుర్ఘటనలపై తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు. అల్ ఇండియా భిక్కు సంఘం,ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా,బుద్దిస్ట్ ఫ్రెటర్నిటీ కౌన్సిల్, మహాబోధి సొసైటీ,బుద్ధ అంబేద్కర్ సమాజ్,అంబేద్కర్ బుద్దిస్ట్ సొసైటీ తదితర బౌద్ధ సంఘాలతోపాటు అంబేద్కరిస్టులు,దళిత,వామపక్ష,ప్రగతిశీల సంఘాలను ఏకం చేసి, ప్రభుత్వం దిగివచ్చి తమ సమస్యలు పరిష్కరించేలా మదనపల్లెలో ధమ్మ నిరసన చేపడతామని చెప్పారు. 2004 నుండి బుద్ధవిహారగా ఉంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు 2016లో ల్యాండ్ అలినేషన్ ప్రతిపదనలు ఎమ్మార్వో ద్వారా పంపబడి, సుమారు రెండు కోట్లరూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి చేసిన విహారపై ఎలా నిషేధాజ్ఞలు విధిస్తారని నిలదీశారు.బౌద్ధం పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా,ఆగస్టు 9లోగా బుద్ధుడి తలవిరగ్గొట్టిన ఉన్మాదుల్ని అరెస్టు చేయాలని,బుద్ధునికొండకు వేసిన కంచె తొలగించడంతోపాటు బౌద్ధులపై తప్పుడు కేసులు నమోదు చేసి,వేధింపులకు గురిచేస్తున్న అన్నమయ్య జిల్లా ఎస్పీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం ఆగస్టు 9,ఛలో మదనపల్లె వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.అంతకుముందు ఆయన పీటీయం శివప్రసాద్ ఇంటికి వెళ్లి,గుండెకు స్టెంట్ వేసుకొని,విశ్రాంతిలో ఉన్న శివప్రసాద్ ను పరామర్శించి,తామంతా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.ఈకార్యక్రమంలో పీటీయం శివప్రసాద్ తోపాటు బాస్ ప్రతినిధులు ముత్యాల మోహన్,సొన్నికంటి రెడ్డెప్ప,జనార్దన్,గంగాధర్,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ కిందపడి యూపీ వాసి దుర్మరణం

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : నీరుగట్టువారిపల్లెలోని టమోటా మార్కెట్ యార్డులో లారీ కిందపడి యూపీ వాసి దుర్మరణం చెందాడు. టూటౌన్ పోలీసులు కథనం మేరకు వివరాలు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం,కాశిగంజ్ జిల్లా,నంగులా తానాకు చెందిన మోర్ సింగ్50,అదే ఊరికి చెందిన మరో 80మందితో ఐదేళ్ల క్రితం మదనపల్లెకి వచ్చారు.బ్రతుకుతెరువు నిమిత్తం టమోటా మార్కెట్ యార్డులోని ఎల్బిసి మండిలో దినసరి కూలీగా పనిచేస్తున్నాడు.గురువారం రాత్రి లారీ రివర్స్ రావడంతో కిందపడి మృతి చెందాడు.సహచరుడు మృతి చెందడంతో తోటి కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు.



## మదనపల్లె ఆర్టీఏ కార్యాలయంలో ఎఫ్.సి సేవలు అందుబాటులోకి తేవాలి

మదనపల్లి టౌన్,మేజర్ న్యూస్ : ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ముబారక్ ఆటోలకు స్థానికంగా ఉన్న మదనపల్లి ఆర్టీఏ కార్యాలయంలోనే ఎఫ్ సి చేయాలని,రాయచోటిలో ఎఫ్.సి చేయించుకునే విధానాన్ని రద్దు చేసి ఆ రకమైన విధానాన్ని అమలు చేయాలని ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐటీయూసీ) అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి షైక్ ముబారక్ డిమాండ్ చేశారు.శుక్రవారం నిమ్మనపల్లి బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ముబారక్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆటోలకు సంబంధించిన ఫిట్‌నెస్ సర్టిఫికేట్ (ఎఫ్‌సి) ప్రక్రియ మదనపల్లి ఆర్టీఏ కార్యాలయం కాకుండా సుమారు 70 కి.మీ. దూరంలోని రాయచోటి జిల్లా కేంద్రంలోని ఆర్టీఏ కార్యాలయంలో నిర్వహించడం వలన స్థానిక ఆటో డ్రైవర్లు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు.డ్రైవర్లు ఎంతో ఖర్చుతో, సమయాన్ని వృథా చేసుకుంటూ రాయచోటికి వెళ్లాల్సి వస్తోందని ఇది సరికాదన్నారు.మదనపల్లిలో ఆర్టీఏ కార్యాలయం ఉన్నా,ఎఫ్‌సి సేవలు ఇవ్వకుండా,రాయచోటికి పంపడం ప్రజావ్యతిరేక చర్య అన్నారు.తక్షణమే మదనపల్లి ఆర్టీఏ కార్యాలయంలోనే ఎఫ్‌సి సేవలు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.వాహనదారులకు స్థానికంగా అన్ని సేవలు లభించేలా చర్యలు తీసుకోవాలని,సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించాలని కోరారు. సోమవారం మదనపల్లి ఆర్టీఏ కార్యాలయం వద్ద ఆటో వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరుగుతుందని ఆటో డ్రైవర్లు,ఇతర వాహనాల డ్రైవర్లు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లి ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకుడు అక్బర్ బాషా,ఖాజా తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్దే ప్రభుత్వ ప్రధాన ఎజెండా

(మొదటి పేజీ తరువాయి)గ్యాస్, తల్లికి వందనం రేషన్ కార్డులు, మరియు ఆగస్టు 15 నుండి ఆడవాళ్లకు ఉచిత బస్సు, రైతులకు రైతు భరోసా, ఇంకా మరెన్నో అభివృద్ధి సంక్షేమ ఫలాలను వారికి వివరించడం జరిగినది. 2047 కల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రపంచ పటంలో అగ్రస్థానం లో నిలబడేవిధంగా మన రాష్ట్ర ముఖ్య మంత్రి రాష్ట్ర అభివృద్ధికోసం నిరం తరం కష్టపడుతు న్నారని ఆయన తెలియజేశారు. పాపరాజు గారిపల్లి గ్రామస్తులు త్రాగునీరు, రోడ్లు పలు సమస్యలను రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి దృష్టికి దృష్టికి తేవడం జరిగినది. ఆయన వారి సమస్యను సానుకూలంగా విని వెంటనే అధికారులకు ఫోన్ చేసి వారి సమస్యను త్వరలో పరిష్కరిస్తామని వారు ఎదుట తెలపడం జరిగినది. ఆయన వెంట రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్‌రాజు, సుబ్బరాజు, సూర్య నారాయణ రాజు, సురేష్ రాజు, భీమరాజు, మధుసూదన్ రాజు, పసు పులేటి శేఖర్, దొరబాబు, రవీంద్రరాజు, వెంకటరామరాజు, రజని, మణి రాజు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.



## రాయచోటి కేంద్రంగా “రేషన్ మాఫియా”

(మొదటి పేజీ తరువాయి)రాయచోటి కేంద్రంగా జరుగుతున్న రేషన్ మాఫియా కి రాయచోటిలోని ఒక మైనారిటీ వ్యక్తి కింగ్ మేకర్ గా వ్యవహరిస్తున్నారని, ఆయనకు కొందరు అధికారులు సంపూర్ణ మద్దతు అందిస్తూ ఏళ్ల తరబడి ఈ వ్యాపారం కొనసాగేలా, అధికారులకు మంచి రాబడి వచ్చేలా మద్దతు ఇస్తున్నట్లు జోరుగా విమర్శలు వస్తున్నాయి. అయితే ఈ వ్యవహారం రాయచోటి లోని సామాన్య ప్రజలకు కూడా స్పష్టంగా తెలిసిన మరి అధికారులకు మాత్రం తెలిసో తెలియదో అర్థం కాని పరిస్థితి. అయితే సామాన్యులకు తెలిసిందంటే అధికారులకు కూడా కచ్చితంగా తెలిసే ఉంటుందని, అయితే రేషన్ మాఫియా కు అధికారులకు ఉన్న సాన్నిహిత్యం వలన జోరుగా రాయచోటి కేంద్రంగా రేషన్ అక్రమ రవాణా కొనసాగుతుందని పలువురు తెలియజేస్తున్నారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా సేకరించిన రేషన్ బియ్యాన్ని రాయచోటిలో నిలువ చేస్తూ రాయచోటి నుండి బెంగళూరు, చెన్నై ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు అంటే మరి అధికారుల సహకారం లేనిదే జరుగుతుందంటారా. ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో పేద ప్రజలకు రెండు రూపాయలకే బియ్యం ఇస్తుంటే వారు ఆ బియ్యం వినియోగించకుండా ఇతరులకు అమ్మడం ఆ ఇతరులు దానిని మరింత ఎక్కువ రేటుకు వ్యాపారం కొనసాగించడం చూస్తుంటే ప్రభుత్వం ఇస్తున్న ఉచిత పథకాల వలన పేదరికం కానీ, లబ్ధిదారులు కానీ బాగుపడే అవకాశాలు ఏమాత్రం లేవని స్పష్టంగా అర్థం అవుతుంది. మరి ఇప్పటికైనా రేషన్ అక్రమ రవాణా పై అధికారులు చర్యలు తీసుకుని రేషన్ బియ్యాన్ని అమ్ముకుంటున్న వారిపై ప్రభుత్వ పర చర్యలకు ముందడుగు వేస్తే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందని పలువురు తెలియజేస్తున్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి




### ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్




**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు స్థానిక ఎన్జీవో హోంలో దిగ్విజయంగా రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆర్ ఎస్ యు 11వ జిల్లా మహాసభలు రైల్వే కోడూరు లోని స్థానిక ఏపీ ఎన్జీవో హోం లో శుక్రవారం నాడు జరిగాయి. ఈ సందర్భంగా మహాసభలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన హ్యాపీ కిడ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధినేత అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ ఎస్ యు విద్యార్థి సంఘం ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా గత 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రతినిధులందరూ ఒక భగత్ సింగ్ ల విద్యార్థుల సమస్యలు అవగాహన చేసుకుని పరిష్కార సాధన కోసం పోరాడాలన్నారు. అనం తరం జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్లు రూపాయలు బకాయిలను వెంటనే విడుదల చెయ్యాలి. దీనివల్ల విద్యార్థులు డిగ్రీ ,ఇంజనీరింగ్ ,పీజీ పూర్తి చేసుకున్న వారి సర్టిఫికెట్లు కళాశాల వారు ఇవ్వకుండా మాకు ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు మాకు జమ చేస్తేనే మీకు సర్టిఫికెట్లు అందజేస్తామని కళాశాల యాజమాన్యులు తెలియజేస్తున్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఇచ్చిన అభ్యసిస్తున్న విద్యార్థులకు మీరు కళాశాల ఫీజును కడితేనే మీకు హాల్ టికెట్లు ఇస్తామని ఒత్తిడి చేస్తున్నారు. యాజమాన్యం కూడా కళాశాలల్లో నడుపుకోవాలన్నా కూడా పాఠాలు చెప్పే అధ్యాపకులకు జీతాలు ఇవ్వాలి అలా ఉన్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి కళాశాలకు విద్యార్థులకు రావలసిన 6400 కోట్లు బకాయిలను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టి, బిసి మైనార్టీ విద్యార్థులకు మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు వెంటనే



విడుదల చేయాలని అలాగే ఖాళీగా ఉన్న హెచ్ డబ్ల్యు ఓ వంట మనిషి పోస్టులు భర్తీ చేయాలని ఆయన అన్నారు. ఇప్పటికే హాస్టల్ తెరిచి దాదాపు మూడు నెలలుగా వస్తా ఉన్నా కూడా కొన్ని హాస్టల్లో అయితే విద్యార్థులకు అన్నం చేసి పెట్టడానికి అర్హత కలిగిన వంట మనిషి లేకపోవడం వలన వాచ్మెన్ వంటలు చేసి విద్యార్థులకు వండి పెడతా ఉన్నటు వంటి పరిస్థితి ఉమ్మడి జిల్లాలో కొన్ని హాస్టల్లో జరుగుతా ఉందని ఆయన అన్నారు కావున ఉన్నత అధికారులు హాస్టల్ పరిశీలించి స్థానికంగా విద్యార్థులు ఎదు ర్కొన్న సమస్యల పైన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు నాయకులు గురు మోహన్, కొండయ్య, మాధవ్, చరణ్,భాష,రాఘవ,చరణ్‌తదితరులు పాల్గొన్నారు.

# స్థలదాత ఫోటోనే విస్మరించిన నగర పంచాయతీ అధికారులు

### - ఇదేం చోద్యం అంటున్న పట్టణ ప్రజలు





పంచాయతీ స్థల భూ విరాళ దాత దేశు లక్ష్మయ్యశెట్టి ఫోటో

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట పంచాయతీకి స్థలాన్ని విరాళంగా ఇచ్చిన దాతనే అధికారులు విస్మరించారు. 1950లో స్థానికుడ్కెన దేశు లక్ష్మయ్యశెట్టి బ్కెపాస్ రోడ్డు పంచాయతీ వీధిలో రోడ్డుపైనే 35 సెంట్ల భూమిని విరాళంగా ఇచ్చారు.ప్రస్తుతం కోట్లు పలికే ఈ భూమిని స్వీకరించిన అప్పటి పంచాయతీపాలకవర్గంపంచాయతీభవనాన్ని నిర్మించింది.1954మే 5న అప్పటి తంబళ్లపల్లె ఎమ్మెల్యే టీ.ఎన్.వెంకటసుబ్బారెడ్డిభవనాన్ని ప్రారంభించారు.అప్పటి పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎంఏ.రవూఫ్,సర్పంచుసి.కోదండరామారావు,భూవిరాళదాత దేశు లక్ష్మయ్యశెట్టి పాల్గొన్నారు.అప్పుడు వేలల్లో విలువచేసే స్థలాన్ని విరాళంగా ఇచ్చిన దాతకు గౌరవిస్తూ దేశు లక్ష్మయ్యశెట్టి ఫోటో పెట్టేందుకు అప్పట్లో తీర్మానం చేశారు. కానీ నగర పంచాయతీగా మారినప్పటి నుంచి స్థల దాత ఫోటో తీసి పక్కన పెట్టడంపైస్థానికస్థలదాతలు,కుటుంబ సభ్యులు మరియు ప్రజలు మాట్లాడుతూ కోట్లు విలువ చేసే స్థలలో ప్రభుత్వ అధికారులు విధులు నిర్వహిస్తూ ఫోటో పక్కకుపెట్టడంపైఅధికారులుతీరుపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా విలువైన విరాళంగా ఇచ్చిన దాత ఫోటోను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యుత్తు చార్జీలు పెంచే స్మార్ట్ మీటర్లు వద్దు..సిపిఐ




**ములకలచెరువు, మేజర్ న్యూస్ :**
ములకలచెరువు మండల కేంద్రంలో శుక్రవారం సిపిఐ ములకలచెరువు 6వ మండల మహాసభ సందర్భంగా మూడు రోడ్ల నుండి సిపిఐ నాయకులు ర్యాలీగా ప్రదర్శన చేస్తూ అంగరంగ వైభవంగా, బహిరంగ సభకు వద్దకు చేరుకున్నారు. అనంతరం సిపిఐ నాయకులు కే.అంజనప్ప అధ్యక్షతన మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు మాట్లాడుతూ మండలంలోని మిగులు భూములు, ప్రభుత్వ భూములు పేదలకు పంచాలన్నారు. భూములు పంచాలని భూ పోరాటాలు చేస్తున్న సిపిఐ నాయకులపై అక్రమ కేసులు పెట్టి నిర్బంధాన్ని పెంచడాన్ని ప్రజలు నిరసించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మండలంలో కరువు విలయతాండవం చేస్తూ ఉంటే కరువు సహాయక చర్యలు సమగ్రంగా చేపట్టడం లేదనీ,రైతులకు అందాల్సిన అన్నదాత పథకాన్ని రైతులందరికీ అందజేయాలన్నారు. హంద్రీ-నీవా కాలువ ద్వారా చెరువులన్నింటికీ నీరందించాలని, అదేవిధంగా మండలంలో దళితులపైన,మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై సిపిఐ జరిపే పోరాటాల్లో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి.కృష్ణప్ప,ఎం.సాంబశివలు మాట్లాడుతూ ఉచిత కరెంటు రద్దు చేసే స్మార్ట్ మీటర్లు ఆపాలని, ములకలచెరువులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, అదేవిధంగా టమోటా ఆధారిత పరిశ్రమను ప్రభుత్వ రంగంలో ములక చెరువు పట్టణంలో ఏర్పాటు చేయాలనీ, తంబళ్లపల్లెకు డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఐ తంబళ్లపల్లె నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి మాట్లాడుతూబీనియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొనే అనేక సమస్యలపై ఎర్రజెండా సిపిఐ జరిపే పోరాటాలలో ప్రజలందరూ పాల్గొనాలని, అదే విధంగా విద్యార్థి,యువజన మహిళా, వ్యవ సాయ కార్మిక,రైతుసంఘాల్లోప్రజలు సమీకృతం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బుల్లెట్ విజయ్కుమార్, సీనియర్ నాయకులు ఎస్ బషీర్ ఖాన్,ఏఐటీయూసీ నాయకులు యస్. తంబయ్య శెట్టి,వేణుగోపాల్‌రెడ్డి, సలీంభాష ,హెచ్.షమీవుల్లా, మండలనాయకులుయస్. నిజాముద్దీన్, వేమనారాయణ,అమరావతి, చంద్ర, మల్లికార్జున, హరి కుమార్,చంద్రశేఖర్,జయాకర,రెడ్డప్ప, శంకరమ్మ, కుమార్,రమేష్, తరుణ్,చౌడప్ప, బాస్ నాయకులు మంత్రాల. రమణ,డిహెచ్ పి ఎస్ సత్యసాయి జిల్లా కార్యదర్శి అంజన్ బాబు, సిపిఐ తలుపుల మండల కార్యదర్శి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ సర్వేయర్లు బాధ్యతల స్వీకరణ



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** సంబేపల్లి మండలంలోని మోటకట్ల, నారాయణ రెడ్డి పల్లి, గురిగింజకుంట సచివాలయ సర్వేయర్లుగా శుక్రవారం తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి వద్ద తమ బదిలీ పత్రాలు అందజేసి బాధ్యతలు స్వీకరించారు. మోట కట్ల గ్రామ సచివాలయ సర్వేయర్ గా అశోక్ నారాయణ రెడ్డి పల్లి గ్రామ సచివాలయ సర్వేయర్ గా విజయలక్ష్మి గురిగింజ కుంట గ్రామ సచివాలయ సర్వేయర్‌గా గోవర్ధన్ నాయక్ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా చిన్నమండెం మండలం నుండి సంబేపల్లి కు బదిలీపై వచ్చారు .. ఈ సందర్భంగా తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల అర్జీలను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలన్నారు. భూ సమస్యలపై వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని సచివాలయ సర్వేయర్లు తెలిపారు.

# ఏపీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులుగా పామూరు దీపక్ రెడ్డి ఏకగ్రీవం



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :**
రైల్వేకోడూరు ఏపీ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర చేతుల మీదుగా ఏపీ ఎస్ ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా పామూరు జయ దీపక్ రెడ్డి నియామక పత్రం అందుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసి దీపక్ రెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీఎస్ఎఫ్‌రాష్ట్ర అధ్యక్షులు ఆకుల రాఘవేంద్రరావు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా విద్యా సమస్యలపై విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్న దీపక్ రెడ్డి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేసి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు జరిగే అవినీతి అక్రమాలపై పోరాటం చేయాలన్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా ఇన్చార్జి పామూరు దీపక్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు ఆకుల రాఘవేంద్రకి కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# నష్టపోతున్న బొప్పాయి రైతుల పోరాటం

### - రైతులపై దళారుల హుకుం - మేము చెప్పిందే వినాలి లేకపోతే మీరే నష్టపోతారు రైతులకు వార్నింగ్

**చిట్వేలి మేజర్ న్యూస్ :** ఎన్నో ప్రయాసాలు పడి పండించిన పంట నష్టాలు పాలు చేస్తున్నందుకు బొప్పాయి రైతన్నలు రోడ్ ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది రెండు రోజుల నుండి పోరాటం కొనసాగిస్తున్నారు. గిట్టుబాటు ధరను కల్పించాలని రైతు లురోడ్డు ఎక్కితే వారిని బెదిరించేందుకు దళారులు కొత్తదారులు వెతుకుతున్నారు. శుక్రవారం, తెల్లవారుజాము నుండి మండల వ్యాప్తంగా ఉన్న ఇరవై ఒక్క గ్రామ పంచాయతీలో ఉన్న బొప్పాయి రైతు బొప్పాయి పంట కోసుకునేందుకు తీసుకు వస్తున్న లారీలను ఎక్కడికక్కడ ఆపుతూ మాకు గిట్టుబాటు ధర కల్పించి కాయలు కొయ్యాలని లేకపోతే మీ వాహనాలు మా ఊరులోకి రావద్దని బొప్పాయి రైతన్నలు అడ్డుకున్నారు. మేము చెప్పినట్లు వినకపోతే మీరే నష్టపోతారని రైతులకు



వార్నింగ్ ఇచ్చే పరిస్థితి దళారులకు ఎక్కడి నుంచి వచ్చింది. రైతుల అడ్డుకున్న లారీల వద్దకు వచ్చి దళారులు నేరుగా మీరు ఏమనుకుంటున్నారు. మేము మీకు మొలకలు ఇచ్చాం మాకే మేము చెప్పినట్టుగానే కోత కోయాలి లేకపోతే మీరు ఏమి చేస్తారో చేసుకోండి అని దళారులు వ్యాపారస్తులు సిండికేట్ గా మారారని బొప్పాయి రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ దళారి వ్యవస్థ ఉన్నంతవరకు ఏ రైతు అయినా ఏ పంట పండించాలన్న సాహసం చేయలేక అప్పుల పాలై ప్రతి ఏడాది లక్షలకు లక్షలు అప్పులు తెచ్చి వ్యవసాయం చేస్తున్న రైతు పక్షాన ఒక్కరు కూడా నిలబడి న్యాయం అడిగే వారే లేకపోయారని అగ్రహారానికి చెందిన ఓ రైతు కన్నీరు పెట్టుకున్నాడు. మా రైతు కంట కన్నీరు కార్పిస్తున్న దళారులు ఎన్ని రోజులుకడుపు నింపుకుంటారు మా కడుపు కొట్టిన వారు ఎవరు కూడా బాగుపడరని కడుపులోని బాధ రైతులు వెళ్లబుచ్చుకునే పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యకు పరిష్కారాలు చూపించవలసిన ఉన్నత స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, చొరవ చూపడం లేదని బొప్పాయి రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వాన్ని గాని అధికారులను గాని మేమేమన్నా మనులు మాన్యాలు అడుగుతు

# బిజెపి కృషితో ఏకిరపల్లి రహదారికి మహర్దశ

▪ రూ 3.60 కోట్లతో ప్రతిపాదనలు ▪ హర్షం వ్యక్తం చేస్తున్న ఏగిరిపల్లి గ్రామస్తులు
▪ బిజెపి కృషితో బగిడిపల్లి నుండి ఎకిరిపల్లి మహర్దశ ▪ పోతు గుంట రమేష్ నాయుడు




**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేట మండలం లో అత్యంత మారుమూల కు గ్రామమైన పుల పుత్తూరుపంచాయతీ లోని ఏకిరిపల్లి గ్రామరహదారి కి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు కృషి ఫలితంగా మహర్దశ వచ్చింది. స్వాతంత్రం వచ్చి నప్పుడు నుంచి ఆ గ్రామం రహదారికి నోచు కోలేదు. నాయకులు వస్తున్నారు పోతున్నారు కానీ గ్రామ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల నే ఆలోచన చేయలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజంపేటకు చెందిన బిజెపి రాష్ట్ర నాయకులు పోతు గుంట రమేష్ నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏకిరిపల్లి గ్రామ రహదారిని నిర్మించేందుకు 20 సూత్రాల అమలు చైర్మన్ లంక దినకర్ తో కలిసి పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీర ను కలిసి 3.1కిలోమీటర్ల రహదారి బకెట్పల్లి నుండి ఏకిరిపల్లి గ్రామం వరకురూ 3.60 కోట్లతో ప్రతిపాదనలు స్థానిక ఇంజనీరింగ్ అధికారులతో తయారు చేయించి ప్రభుత్వానికి నివేదికను ఈ నివేదికను ప్రభుత్వం అనుమతిం చడంతో ఆయన ఈరోజు ఆ గ్రామాన్ని సందర్శించి మీ గ్రామానికి మూడు కోట్లతో 60 లక్షలు రహదారి మంజూర అయిందని త్వరలో మీ కలలు నెరవేరుతున్నాయని దీంతో ఆ గ్రామస్తులు పోతు గుంట రమేష్ నాయుడుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి హర్షం వెలిబుచ్చారు. అనంతరం పోతు గుంట రమేష్ నాయుడు గ్రామంలో విస్తృతంగా పర్యటించి వారి కష్టనష్టాలను తెలుసుకున్నారు. కొంతమందికి పింఛన్లు రాలేదని పాఠశాలకు సక్ర మంగా ఉపాధ్యాయులు రావడంలేదని గ్రామానికి రహదారిలేదని చాలామందికి ఇల్లు లేవని, ఉపాధి హామీ పనులు చేస్తే కూలి డబ్బులు చెల్లించలేదని రెండు నెలల నుంచి పనులు ఇవ్వలేదని ఆయనకు మొరపెట్టుకున్నారు. సానుకూలంగా స్పందించిన పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ఈ విషయాలన్నింటినీ అధికారులు దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యలన్నింటిని త్వరలోనే పరిష్కరించి మీకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ప్రతాప్ రెడ్డి, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టు పోగుల ఆదినారా యణ, బిజెపి రాజంపేట మండల అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమణ, మండల ఉపాధ్యక్షులు శివ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిలో ఉన్న డాబాను తొలగించాలి

టిడిపి మండల వైస్ ప్రెసిడెంట్ గగ్గుటూరి మౌలాలి



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ భూమి లో నిర్మించిన డాబాను తొలగించడలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని టీడీపీ మండల వైస్ ప్రసిడెంట్ గగ్గటూరి మౌలాలి అన్నారు. కడప రాజంపేట హైవే నందు దానిని ఆనుకొనివున్న నడింపల్లి నందు ఒంటిమిట్ట పొలం సర్వే నెంబర్ 1867 లో వైస్సార్ పార్టీ నాయకుడు అక్రమంగా డాబా నిర్మించి నాడని ఈ డాబా స్థలం ప్రభుత్వ భూమి అని, అందులో బహుళ ప్రయోజనాకరి నీటికుంట కలదని దీనిని సైతం కొంత పూడ్చి దానిని లారీలు నిలుపుకొనే స్టాండుగా మార్చడని, ఆర్ అండ్ బి సైతం ఆక్రమించి ఇతర స్టేట్స్ వారికి బాడుగలకు ఇచ్చినాడని ఆయన తెలిపారు. అక్కడ అధిక సంఖ్యలో లారీలు ఆగడం తో ఆ దారిన గ్రామస్తులు ఎవరు వెళ్లలేక చాలా ఇబ్బందులు పడుచున్నట్లు తెలిపారు. ఈ విషయంపై డిసెంబర్ నెల 2024 నుండి పలుమార్లు ప్రజాసమస్యల పరిస్కార వేదికలో గ్రామస్తులు పిర్యాదు చేసారని, ఈ నెల 16వ తేదిన తానే స్వయంగా ప్రజా వేదికలో ఆర్డీవో ని కలిసి ఫేక్ డి పట్టాపై చర్యలు తీసుకోండి అని అడుగగా ఎవరిని అడుగుతా వం టూ నాపై కోపం ప్రదర్శించాడని వాపోయాడు. గత తహసీల్దారు ఆర్డీవో కి ఫైల్ పంపమని ఆదేశాలు రాగానే అన్ని తొలగిస్తామని అబద్దాలు వల్లించి బదిలీ పై వెళ్లారని అన్నారు. వైసీపీ హయాంలో ఫేక్ డి ఫారంతో డాబా నిర్మించారని, ఆర్ అండ్ బిలో వున్న రూమ్‌కు మాత్రమే వ్యాపారానిమిత్తము కరంటు సర్వీస్ ఉందని గుర్తు చేసారు. వెంటనే వాటిని తొలగించి గ్రామానికి మేలు చెయ్యాలని అన్నాడు. ఒంటిమిట్ట తహసిల్దార్ నడింపల్లి డాబా గురించివివరణ కోరగా ప్రభుత్వ భూములు ఉన్నదా లేదా అని సర్వే చేయించి నోటీసులు ఇస్తామన్నారు.



# నకిలీ బొప్పాయి నర్సరీలను అరికట్టాలి

జిల్లా రైతు సంఘం నాయకులు



**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా సంబేపల్లె మండలం మోటకట్ల గ్రామం పొన్నేళ్ల వాళ్ళ పల్లి కౌలు రైతు భాస్కర బొప్పాయి తోట ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం బృందం పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి రాయచోటి ఏరియా అధ్యక్షులు హరినాధ నాయుడు ఉపాధ్యక్షుడు డాక్టర్ కెవియన్ నాయుడు ప్రచార కార్యదర్శి అంజాద్ అలీ ఖాన్ సంబే పల్లె మండల గౌరవ అధ్యక్షులు అర్జున్ రెడ్డి ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రంగారెడ్డి మాట్లాడుతూ నకిలీ బొప్పాయి నారు గతంలో కూడా కలికిరి, తమ్మలపల్లి, మదనపల్లి,గుర్రంకొండమండలాలలో నకిలీనారుతో ఎంతో నష్టపోయినారు అని అన్నారు. ఈ జిల్లాలో మామిడి తోటలు మాదిరిగా బత్తాయి కూడా ఒక ముఖ్యమైన పంట మాదిరిగా చేస్తు న్నారు. అయితే ఈ నర్సరీ యజమానులు ఎవరి పేరుతో లైసెన్స్ ఉందో నర్సరీలను ఎవరు కొనసా గిస్తున్నారో అర్ధ ము కాకుండా అమాయకులై నటువంటి రైతులకు నకిలీనారు ఇస్తున్నారని, నారు ఇచ్చి నప్పుడు ఒక రసీదు గానీ రికార్డెడ్ గా ఒక ప్రూఫ్ ఏమీ కూడా రైతులకు ఇవ్వకుండా ఇలా ఇష్టానుసారంగా రైతు లను మోసం చేస్తున్నారన్నారు. ఇవన్నీ ఈ విధంగా ఉంటే అరాకొరా పంట చేతికొచ్చి మండీల దగ్గరికి పోయి తగిన గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలంటే మండి యజమానులతో నకిలీ మీడియటర్లు తయారై గిట్టుబాటు ధర కూడా చేతికి రాని పరిస్థితి ఉందన్నారు. నిన్న జరిగి నటువంటి కోడూరు, రాజంపేట నియోజకవర్గం మండి యజమానులతో కుమ్మక్కై రైతుకు గిట్టుబాటు ధర కల్పించలేదని రోడ్ల పైన నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. అయితే మేము రైతు సంఘం జిల్లా వారీగా పంటకు సంబంధించిన అధికారులు ఎవరైతే ఉన్నారో ఈ నర్సరీలు ఎవరు కొనసాగి స్తున్నారు. ఎవరి పేరుతో లైసెన్స్ఉందో అధికా రులు తగిన యాక్షన్ తీసుకొని నకిలీనారు అరికట్టి వారు నారు తీసుకున్న తక్షణం ఒక రసీదు ప్రకారం రైతులకు అందజేసే విధంగా నర్సరీ వారికి అధికారులు చెప్పాల్సిన విషయం ఎంతైనా ఉందన్నారు. అయితే గత సంవత్సరం మాదిరిగా ఈసారి కూడా ఈ నర్సరీలు రైతులకు మోసం చేస్తే మేము రైతు సంఘం గా రైతుల పక్షాన పోరాటాలు చేసి రైతుకు న్యాయం చేసే విధంగా పై అధికారుల దృష్టికి తీసుకుపోయి రైతులకు న్యాయం చేస్తామని ఈ సమావేశంలో ఆయన అన్నారు.

# బాబు షూరిటి మోసం గ్యారంటీ



**పుల్లంపేట, మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాలు వైసిపి నాయకులునిర్వహించారు. బాబుషూరిటి మోసం గ్యారంటీ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మరియు ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాథ్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అంటేనే మోసపు పాలనని ,ఆయన గతంలో పరిపాలన అంతా కూడా ఒక బూటకం అని, ప్రజలు ఏదో చేస్తారని నమ్మి దారుణంగా మోసపోయారని, సంక్షేమాన్ని గాలి వదిలేసి ఏదో చేశామని గొప్పలు చెప్పుకుంటున్నాడు అని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమాన్ని వదిలేసిందని, ప్రజలందరూ దారుణంగా మోసపోయారని అన్యాయంగా వైఎస్ఆర్సిపి కార్యకర్తలను కేసులు పెట్టి వేధిస్తున్నారని ,త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలకు ప్రభుత్వంకి ప్రజలు గుణపాఠం నేర్పుతారని తెలియజేశారు. అలాగే పుల్లంపేట మండలఅధ్యక్షుడుముద్దబాబురెడ్డిమాట్లాడుతూ ప్రజలంతా అమాయకులు కాదని ప్రభుత్వ అసమర్ధ పాలనను గమనిస్తున్నారని, అక్రమకేసులు పెట్టి వేధించిన అంత మాత్రాన కార్యకర్తలు భయపడరని వైఎస్ఆర్సిపి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, మండల కన్వీనర్ ముస్తాక్, రంగారెడ్డి, ఆకేపాటి శ్రీనివాస్ రెడ్డి ఎంపీటీసీ చంగయ్య. రాజారెడ్డి. బికేమని. పుల్లంపేట వైఎస్ఆర్సీపీ సర్పంచులు .ఎంపీటీసీలు , కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన పోతు గుంట



**రాజంపేట,మేజర్‌న్యూస్ :**రాజంపేట మండలం పులపుత్తూరు గ్రామం లోని అంగన్వాడి కేంద్రాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో ఉన్న రిజిస్టర్ ను పరి శీలించి పిల్లల పేర్లను పిలుస్తూ హాజరైన వారి సంఖ్యను తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్త ఇంద్రావనితో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంనుంచిఅమలవుతున్నపథకాలన్నీ సక్రమంగా అందుతున్నాయా? మెనూ ఏ విధంగా అమలు చేస్తున్నారు? వారంలో ఎన్ని రోజులు పిల్లలకుకోడిగుడ్డును అందిస్తున్నారని, గర్భవతులకు బాలింతలకు పౌష్టిక ఆహారాన్ని సరఫరా చేస్తున్నారా లేదా అని ఆయా నాగమణిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పట్టు పోగుల ఆదినారాయణ,మండలఅధ్యక్షులుప్రసాద్ రెడ్డి, రమణ, శివ పాల్గొన్నారు.

# బంగారు కుటుంబాలుగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**పుల్లంపేట,మేజర్‌న్యూస్** : రంగంపల్లి సచివాలయం నందు పి 4 బంగారు కుటుంబాల పైన గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ గ్రామ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల స్పెషల్ ఆఫీసర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ ప్రభుత్వం చేపడుతున్న పి4 కార్యక్రమాన్ని సద్విని చేసుకోవాలని కోరారు. అలాగే ఎంపీడీవో జయశ్రీ మాట్లాడుతూ పి 4 కార్యక్రమం ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో ప్రవేశపెట్టిందని బాగా వెనుకబడిన తరగతుల గుర్తించి, ప్రజల ను చైతన్య పరిచి సామాజిక సేవ చేయడానికి ముందుకొచ్చే వారిని కలుపుకొని ప్రజలకు మేలు చేకూర్చాలని పీ4 అనే పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోఏవోశ్రీధర్‌రెడ్డి ఈఓపిఆర్డి ముత్తయ్య సచివాలయ సిబ్బంది నాయకులు యాదయ్య వెంకటసుబ్బారెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ పరిధిలో 100 శాతం చెత్త సేకరణ జరగాలి

▪ జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ▪ వేపూరి కోటలోని వ్యర్థపదార్థాల ప్రాసెసింగ్ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీ పరిధిలో 100 శాతం చెత్త సేకరణ జరగాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. ములకలచెరువు మండలం వేపూరి కోట లోని వ్యర్థపదార్థాల ప్రాసెసింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి శుక్రవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యర్థపదార్థాల ప్రాసెసింగ్ కేంద్రంలోకి తడి చెత్త మరియు పొడి చెత్త లను వేరు చేసి తీసుకురావాలని, గ్రామ పంచాయతీలోని అన్ని కుటుంబాల నుండి చెత్త సేకరణ జరగాలని పంచాయతీ సెక్రటరీని జిల్లా కలెక్టర్ఆదేశించారు. గ్రామపంచాయతీ పరిధిలోని అన్నికుటుంబాల నుండి చెత్త సేకరణ జరిగేందుకు అవసరమయ్యే గ్రీన్ అంబాసిడర్లను ఏర్పాటు చేసుకోవాలని, ఏమైనా ఖాళీలు ఉంటే వాటిని వెంటనే భర్తీ చేసుకొని 100 శాతం చెత్త సేకరణ జరగాలని ఎంపీడీవోను మరియు పంచాయతీ సెక్రటరీని ఆదేశించారు. ఈ తనిఖీలో మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, ములకలచెరువు తాసిల్దార్, మండల ఎంపీడీవో, పాల్గొన్నారు.

# రక్తదానం యొక్క ఆవశ్యకతను ప్రతి ఒక్కరు దృష్టిలో ఉంచుకోవాలి

– స్వచ్ఛంద సంస్థలు




**రాజంపేట, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా రక్త వారోత్సవాల రెండో వార్షికోత్సవ వేడుకలో ఐదవ రోజు శుక్రవారం రాజంపేట స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నందు అమ్మ హెల్పింగ్ హాండ్స్ కువైట్, వికసిత ఫౌండేషన్, కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. పురుషోత్తం, జెబీవీఎస్ వ్యవస్థాపకుడు అశోక్, రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యశస్వి రెడ్డి, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. రామకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి పురుషోత్తం మాట్లాడుతూ రక్తదానం యొక్క ఆవశ్యకతను తెలుసుకొని రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని మరియు రక్తదానం వల్ల మంచి ఆరోగ్య లాభాలు ఉన్నాయని గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో మరో అతిథిగా పాల్గొన్న జెబీవీఎస్ వ్యవస్థాపకుడు ఎం అశోక్ మాట్లాడుతూ యువతి యువకులుకు రక్తదానం చేయడంపై అవగాహన లేకపోవడంతో రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యం ఇబ్బంది పడుతుంది అని భ్రమ పడుతుంటారని కానీ రక్తం దానం చేయడం వల్ల పాత కణాలు శరీరం నుంచి పోయి కొత్త కణాలు రావడంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని మరియు ఇంకెన్నో లాభాలు ఉన్నాయని గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి మరో అతిథిగా పాల్గొన్న డాక్టర్ యశస్వి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో చాలామంది మహిళలు కూడా పురుషుల కంటే చురుకుగా రక్తదానం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమని ఇలాగే రక్తదానం చేసేందుకు ముందుకొచ్చి ప్రాణదాతలుగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ డాక్టర్ బి రామకృష్ణ మాట్లాడుతూ వర్షాకాల ప్రభావం వల్ల చాలామంది అనారోగ్య పాలై రక్తం అవసరం పడుతుందని దీని దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛంద సంస్థలు మెగా రక్త వారోత్సవాలు నిర్వహించడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వెంకట నరసయ్య, విమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ పార్వతి, కళాశాల ఉపాధ్యాయులు, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ స్టాఫ్ ప్రశాంతి, ఉషారాణి, సంస్థ సభ్యులు స్టీఫెన్, శ్వేత, సాయి, తదితరులు పాల్గొని రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేశారు.

# జగన్ 2.0లో నాయకులు,కార్యకర్తలకు ప్రాధాన్యత

▪ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి ▪ ప్రముఖ వైఎస్ఆర్సిపి నాయకుల పిలుపు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అభివృద్ధి,సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని,ఇచ్చిన హామీలు విస్మరించి ఐదు కోట్ల మంది ప్రజలకు చేసిన మోసాన్ని ప్రజల ముందు వుంచడంలో వైసిపి కార్యకర్తలదే కీలక పాత్ర పోషించాలని,మరోవైపు సుపరిపాలన అంటూ ప్రజలను మరోసారి మోసం చేయడానికి వస్తున్నారు,తస్మాత్ జాగ్రత్త అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం నిమ్మనపల్లె మండల కేంద్రంలో మదనపల్లి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ పేరుతో చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,పుంగనూరు నియోజకవర్గనాయకులు నూతన కాలువ శ్రీనాథ్ రెడ్డి,అనూషా రెడ్డి,సీనియర్ నాయకులు రెడ్డెప్ప రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి తదితరులుహాజరయ్యారు.ఇందులోభాగంగా రీకాలింగ్ బాబు మేనిఫెస్టో పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వైసిపి అధిష్ఠానం ఆదేశాల మేరకు మదనపల్లె నియోజకవర్గంలో ఇప్పటి వరకు మదనపల్లె టౌన్, రూరల్,రామసముద్రం,నేడు నిమ్మనపల్లెలో దిగ్విజయంగా బాబు ష్యూరిటీ – మోసంగ్యారెంటీ పేరుతోచంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుకు చేస్తూ చేపట్టిన కార్యక్రమం చేపట్టడం జరిగిందని వెల్లడించారు.వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రతివైసిపినాయకుడు,కార్యకర్తపాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని,ఇచ్చిన హామీలు విస్మరించి ఐదు కోట్ల మంది ప్రజలకు చేసిన మోసాన్ని ప్రజల ముందు వుంచాలని,స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్లు కోసం వెళ్ళే కూటమి నాయకులను ప్రజలు చీకొట్టడానికి ఇది సరైన కార్యక్రమమన్నారు. చంద్రబాబునాయుడు 5 కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి ప్రజలను వెన్నుపోటు పొడిచారని విమర్శలు గుప్పించారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏడాది కాలంలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండా అన్నివర్గాల ప్రజలను మోసం చేశారని అన్నారు.మంచి ప్రభుత్వం అంటూ ప్రజలను మోసం చేస్తున్నారనే విషయాన్ని ప్రజలు గ్రహించే విధంగా ప్రతి గ్రామంలో సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.వారు రెడ్ బుక్ రాజ్యాంగం నడిపిస్తే మనం గుడ్ బుక్ ద్వారా జగన్మోహన్ రెడ్డి 2.0లో కార్యకర్తలకు పెద్దపీట వేస్తారని వివరించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం మంజూరు



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేట మండలం పులపతూరు గ్రామంలో భీమూ గోపాల్ రెడ్డి ,సింగరాజు జ్ఞాన కీర్తన కి అత్యవసర వైద్య చికిత్స మరియు వ్యక్తిగత అవసరాల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం మంజూరు అయింది. ఈ మేరకు రాజంపేట పార్లమెంట్ బీజేపీ అధ్యక్షులు సాయి లోకేష్ చేతుల మీదుగా వారికి సహాయం అందజేశారు.ఈ సహాయం బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేశ్ సమర్థనతో మంజూరైంది. సంబంధిత అధికారులసహకారంతో దరఖాస్తులు త్వరితగతిన పరిశీలించబడి, సహాయం మంజూరైనందుకులబ్ధిదారులుముఖ్యమంత్రికి మరియు పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికిలో బీజేపీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్ , బీజేపి జిల్లా ఉపాధ్యక్షురాలు సునీత నారాయణ వర్మ, తొటా శ్రీనివాసులు, ప్రసాద్ రెడ్డి (గ్రామీణ మండల అధ్యక్షుడు) వీవీ రమణ గారు (టౌన్ అధ్యక్షుడు)పాల్గొన్నారు.

# రైల్వే కోడూరు మండలంలో జీవామృతంపై శిక్షణ



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ సహజ వ్యవసాయం వారి ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు వర్క్ షాప్ శిక్షణ కార్యక్రమాన్ని రైల్వే కోడూరు మండలంలోని రాఘవరాజపురం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా బిపిఎ,వి హెచ్ ఏ, ఎంపీ ఈవో లకు శిక్షణ నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి సందీప్ పేర్కొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ ఏటిఎం మోడల్ సూర్య మండలం ఘన జీవామృతం తయారీ ఎరువులపై అవగాహన కార్యక్రమాన్ని ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రైల్వే కోడూరు డివిజన్లోని ఎడిఏ , నలుగురు ఏవోస్ తోపాటు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా పాఠశాలను తనిఖీ చేసిన మండల స్పెషల్ అధికారి సత్యనారాయణ

**చిన్నమండెం మేజర్ న్యూస్ :** మండలంలోని కస్తూరిబా ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్పెషల్ అధికారి సత్యనారాయణ తనిఖీ నిర్వహించారు పాఠశాలలోనే విద్యార్థులను అక్కడ ఉన్నటువంటి సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు అలాగే వారు అక్కడ ఆహారాలు ఎలా ఉన్నాయి ఉదయం టిఫిన్ తనిఖీ చేయడం క్లాస్ రూమ్ లో విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడినట్లు వారు తెలిపారు అనంతరం దేవుడు పల్లె పంచాయతీలో గల డంపింగ్ యార్డ్ ను పంచాయతీ సెక్రెటరీ సుమిత్రమ్మ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించి తగిన సూచనలు సలహాలు నిర్వహించారు అలాగే సాయి బండ పీహెచ్సీ కొత్తపల్లి పంచాయతీలో ఉన్నటువంటి ఆసుపత్రిని తనిఖీ నిర్వహించి అక్కడ ఉన్నటువంటి రోగులకు కలుగజేస్తున్న సదుపాయాల గురించి అక్కడ సిబ్బందితోమాట్లాడి సదుపాయాల గురించి ముచ్చటించినట్లు అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలోకస్తూర్బాపాఠశాల ఎస్ ఓ పంచాయతీ సెక్రెటరీ సుమిత్రమ్మ చాకిబండ పిహెచ్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు వారు తెలిపారు



# ఈ నెల 27న మదనపల్లెలో ఉచిత కంటి చికిత్స శిబిరం

– సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు చిన్ని వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** చెన్నై శంకర్ నేత్రాలయ ఆధ్వర్యంలో ప్రతి నెలా నాలుగవ ఆదివారం స్థానిక బెంగుళూరు రోడ్డు జీఆర్టి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఉచిత కంటి చికిత్సా శిబిరం నిర్వహించబడునని నిర్వాహకులు చిన్ని తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 27వ తేది జిఆర్టి ఇంగ్లీష్ మీడియం స్కూల్,బెంగుళూరు రోడ్డు నందు నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని దృష్టి సమస్యలు ఏదుర్కొంటున్న వారు వినియోగించుకోగలరని కోరారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటలవరకుశిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. గత కొన్ని సంవత్స రాల నుండిప్రతి నెలా ఆనవాయితీగా నిర్వహిస్తున్న శిబిరాల ద్వారా వేలాది మంది కంటిచూపునుమెరుగుపర్చుకోవడంజరిగిందనితెలిపారు. మరిన్ని వివరాలకు 9440078976,9849173171 సంప్రదించాలని ఆయన కోరారు.

# బైకు ట్రాక్టర్ ఢీ పలువురు గాయాలు



**రాజంపేట క్రైమ్ మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం సింగనమల గ్రామం మలుపు వద్ద గురువారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. రాజంపేట వైపు వస్తున్న ట్రాక్టర్ ట్రాలీ వెనుక వైపు బైక్ తగిలి ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని రాజంపేట ప్రభుత్వఆసుపత్రికితరలించారు. పెనగలూరుమండలంతూర్పుపల్లికి చెందిన కే.యానాది(48)కేగంగాధర్(46)ఈశ్వ రయ్య (45) అనే ముగ్గురు వ్యక్తులకు తీవ్రగాయాలుకాగాపరిస్థితివిషమంగాఉండడంతోవారినితిరుపతిఆస్పత్రికి మెరుగైనవైద్యం కోసంతరలించారు. పెనగలూరుపోలీసులుదర్యాప్తు చేస్తున్నారు..



# రాజంపేట ఆర్ అండ్ బి అతిథి గృహంలో పట్టుబడ్డ దొంగ



**రాజంపేట క్రైమ్, మేజర్‌న్యూస్:** రాజంపేట ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ సెక్షన్ విభాగం ఆఫీసులో గురువారం రాత్రి ఓ వ్యక్తి చొరబడి ఆఫీస్ సామాగ్రిని దొంగలించాడు. అక్కడే విధులు నిర్వహిస్తున్న భాష దొంగను పట్టుకొని రూమ్‌లో బంధించి పోలీసులకు సమాచారం అందించినట్లు తెలుస్తుంది. గతంలో అక్కడే పని చేస్తున్నఓఉద్యోగిబంగ్లాలోసామాగ్రిని దొంగలకుఅప్పగించినట్లుపుకార్లుషికార్లుగా వినిపిస్తున్నాయి. అధికారులు ఈ ఘటన పై ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. ఈ ఘటన పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రభుత్వ కార్యాలయాల్లో నిరసనలు రాజ్యాంగ విరుద్ధం

ముని్సిపల్ కార్యాలయమా లేక వైసిపి పార్టీ కార్యాలయమా...? - టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆగ్రహం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఇటీవల రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారంటూ వైఎస్సార్సీపీ మహిళా ప్రజాప్రతినిధులు, నాయ కులు మదనపల్లె మునిసిపల్ కార్యాలయంలో నిరసన తెలపడం రాజ్యాంగ విరుద్ధమని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్ తీవ్రంగా ఆక్షేపించారు. శుక్రవారం పట్టణంలోని నిమ్మనపల్లె సర్కిల్ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు టిడిపి కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపితే పోలీసులు వెంటనే అరెస్ట్ చేసి వారిపై అక్రమ కేసులు పెట్టే కొత్త సంస్కృతికి శ్రీకారం చుట్టారన్నారు. అంతేకాకుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతామనే విషయం ముందే తెలిస్తే తమ పార్టీ నాయకులు, కార్యకర్తలను గృహ నిర్బంధం చేసేవారని గుర్తు చేశారు. అలాంటిది నిరంతరం తమ సమస్యలపై ప్రజలు ఎక్కువ సంఖ్యలో వచ్చే మున్సిపల్ కార్యాలయంలో గేట్లు మూసి వేయించి నిరసన తెలియజేయడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇంతా జరుగు తున్న మున్సిపల్ కమిషనర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. గేట్లు మూసివేసి ధర్నా చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన వారిపై కమిషనర్ చర్యలు తీసుకోవాలని,పోలీసులకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ నాయకుడిపై అంత అభిమానం ఉంటే వారి ఇళ్లలోనూ,వారి కార్యాలయాల్లోనూ నిరసన తెలుపుకుంటే ఎవరికీ అభ్యంతరం లేదన్నారు. అలాకాకుండా ప్రభుత్వ కార్యాలయాల్లో నిరసనలు తెలిపి అటు ప్రభుత్వ ఉద్యోగులకు,ఇటు ప్రజలకు ఇబ్బంది కలిగించడం సిగ్గుచేటన్నారు. గతంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే వారిని కేసులు పెట్టి పోలీసులు తీవ్ర ఇబ్బందులకు గురి చేసేవారన్నారు. అయితే ప్రస్తుతం వైసిపి నాయకులు,కార్యకర్తలు ప్రతి చిన్న విషయానికి రోడ్లపైకి విచ్చలవిడిగా వచ్చి నిరసనలు,ధర్నాలు చేపడుతున్నారన్నారు. దీనిపై పోలీస్ శాఖ దృష్టి సారించాలని రోడ్లపైకి వచ్చి ఆందోళన చేసి ప్రజలకు ఇబ్బందులు గురిచేసే వారిపై చర్యలు తీసుకోవాలని,చట్టపరంగా కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ధర్నాలు, నిరసనలు చేసే హక్కు అందరికీ ఉందని అది శృతిమించితే ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదమన్నారు. పోలీసులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వైసిపి పార్టీ వారికి అధికారం పోయిన అహంకారం తగ్గలేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ విధానాలను మార్చుకుని రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు.

# నవోదయ విద్యార్థినికి కృత్రిమ చేయి అమరిక

– సదరు విద్యార్థిని బంగారు పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ వెల్లడి

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో ఇంటర్ చదువుతున్న విద్యార్థిని హెచ్.యు.శివానికి శుక్రవారం కడప రిమ్స్ ఆస్పత్రి నందు కృత్రిమ చేయిని ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ యం.గీత తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పుట్టుకతోనే ఒక చేయి లేకుండా పుట్టిన శివాని ప్రస్తుతం నవోదయలో కామర్స్ విభాగంలో 12వ తరగతి చదువుతోందన్నారు. శివానికి తన పనులు తాను చేసుకోవడానికి కష్టమవుతున్నందున జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లామ న్నారు. కలెక్టర్ సిఫార్సుతో రిమ్స్ ఉప సంచాలకులు ఆర్.వి.కృష్ణ కిషోర్ ,ఆర్.ఒ.యం శ్రీకాంత్ పర్యవేక్షణలో ఆర్థోటిక్స్ డాక్టర్ పి.జగదీశ్ శుక్రవారం శివానికి కృత్రిమ చేయిని అమర్చా రన్నారు. తనకు ఇంతటి గొప్ప సహాయం చేసిన వారందరికి శివాని ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేసిందన్నారు. విభిన్న ప్రతిభావంతురాలైన శివాని విద్యాలయంలో ఇచ్చిన శిక్షణతో 2023 గుజరాత్, 2024 బెంగుళూరులో జరిగిన పారా జాతీయ క్రీడల్లో జావలిన్ త్రో లోను,షాట్ పుట్ రెండు విభాగాల్లోను బంగారు పతకాలను సాధించిందని ప్రన్సిపాల్ కొనియాడారు. 2023 థాయ్‌లాండ్ దేశంలో జరిగిన అంతర్జాతీయ పారా స్పోర్ట్స్ లో జావలిన్ త్రోలోను,షాట్ పుట్ లోను రెండు బంగారు పతకాలు సాధించిందన్నారు. 2024 థాయ్‌లాండ్ లోనే జరిగిన అంతర్జాతీయ పారా స్పోర్ట్స్ లో షాట్ పుట్ లోను బంగారు పతకాలు సాధించిందని తెలిపారు. బంగారు పతక విజేత అయిన శివానికి కృత్రిమ చేయి అమర్చటం వల్ల మరిన్ని అంతర్జాతీయ పతకాలు సాధించగలదని ప్రిన్సిపాల్ ఆశాభావం వ్యక్తం చేశారు.



# న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తక్షణం చేయాలి

- కోర్టులకు నూతన భవనాలు నిర్మించాలి
- డెత్ బెనిఫిట్ ను 6 లక్షల నుండి 10 లక్షల పెంచాలి
- న్యాయవాదులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి
- భారత న్యాయవాదుల సంఘం డిమాండ్

**రాయచోటి టౌన్ మేజర్‌న్యూస్:** న్యాయవ్యవస్థ మరింతగా పటిష్టంగా పనిచేయడానికి మూల స్తంభాలైన న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని చేయాలని భారత న్యాయవాదుల సంఘం అన్నమయ్య కడప ఉమ్మడి జిల్లాల కమిటీ డిమాండ్ చేసింది. భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాయచోటి కోర్టు మెయిన్ గేటు వద్ద న్యాయవాదులు ధర్నా చేశారు. న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని, ఈ పార్లమెంటు సమావేశాలలోనే బిల్లు పెట్టి దేశవ్యాప్తంగా న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని అన్నమయ్య కడప ఉమ్మడి జిల్లాలవర్కింగ్‌ప్రెసిడెంట్‌ఈశ్వర్ డిమాండ్ చేశారు. కక్షిదారుల దారుల పక్షాన కేసును బలంగా వాదించినప్పుడు ప్రతివాదులుగా ఉన్న వారు న్యాయవాదులపై కక్ష పెంచుకొని వివిధ రూపాలలో దాడులకు తెగబడుతున్నారని దీనిని నివారించడానికి ప్రత్యేక చట్టం అవసరమని ఆయన అన్నారు. అనంతరంకడప ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కోర్టులలో మహిళా




న్యాయ వాదులకు ప్రత్యేక విశ్రాంతి గదులను నిర్మించాలని, న్యాయవాదుల అందరికీ ఇళ్ల పట్టాల మంజూరు చేయాలని, కోర్టులలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయమూర్తుల ఖాళీలను ప్రభుత్వ న్యాయవాదుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, ప్రమాదవశాత్తున్యాయవాదులు చనిపోతే ప్రభుత్వం బార్ కౌన్సిల్ కలిపి ఇప్పటివరకు ఇస్తున్న పది లక్షల రూపాయలను 20 లక్షలకు పెంచాలని సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. న్యాయం వ్యవస్థను బలోపేతంచేయడానికిరాష్ట్రంలోనికోర్టులు అన్నిటికీ కూడామౌలిక వసతులు అన్ని కల్పించాలని చట్టబద్ధ పాలన అమలు కావడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యలన్నిటిని పై దృష్టి పెట్టి ఎప్పటినుంచో అ పరిష్కృతంగా ఉన్న ఈ సమస్యలన్నింటిపైన ప్రభుత్వం తగిన విధంగా పరిష్కరించాలని ఐఏఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఆనంద్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ కడప ఉమ్మడి జిల్లా నాయకులు రాజగోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు, నాగభూషణం, యు ధనుంజయ్ కుమార్ సీనియర్ న్యాయవాది రాజకుమార్ రాజు, సహాయ కార్యదర్శి ఖాదర్ బాషా, బార్ స్పోర్ట్స్ సెక్రటరీ సిద్దయ్య, ఎం చిన్నయ్య, హుమాయూన్ బాషాకె.నాగేశ్వర, ఎం.నాగేశ్వర రావ్, న్యాయవాది బేగ్, శివ కుమార్, కె. వరలక్ష్మి పి. నిరంజన్, ఎం ఎన్ . జగదీష్ ఇర్షాద్,హరీష్, సయ్యద్ బాషా, భరత్ రెడ్డి, పవనీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుపరి పాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం



## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

**సిద్ధవటం మేజర్ న్యూస్ :** సిద్ధవటం మండలం జంగాలపల్లి గ్రామపంచాయతీ కమ్మ పాలెం గ్రామంలో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలోపాల్గొన్నమోహన్‌రెడ్డి, దశరథ రామానాయుడు, పాల్గొన్నారు. శుక్రవారం మండలంలోని కమ్మపాలెం, జ్యోతి గ్రామాలలో నందు ఇంటింటికి సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లతో కలిసి వారు ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అయినా సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలను వారికి తెలియజేస్తూ పింఛన్లు, గ్యాస్, తల్లికి వందనం రేషన్ కార్డులు, మరియు ఆగస్టు 15 నుండి ఆడవాళ్లకు ఉచిత బస్సు, రైతులకు రైతు భరోసా,



ఇంకా మరెన్నో అభివృద్ధి సంక్షేమ ఫలాలను వారికి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రవీంద్ర, మురళి, హరి ప్రసాదు, తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నేరేడు కొండ్రాయ స్వామి ఆలయ భూములు కాపాడండి

**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం జుంజురపెంట పంచాయతీ పరిధిలోని నేరేడు కొండపై 700 సంవత్సరాల చరిత్ర కలిగిన నేరేడు కొండ్రాయ ఆలయ ప్రస్థానం తోపాటు మాన్యం భూములను కాపాడాలని నాలుగు పంచాయతీల నేరేడు కొండ్రాయ స్వామి భక్తులు తాసిల్దార్ శ్రీనివాసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం రియల్టర్ బండారు నాగరాజు సారథ్యంలో జుంజురపెంట, ఆర్ ఎన్ తాండ, కొటాల, పంచాయతీలకు చెందిన స్వామి వారి ఇలవేల్పు భక్తులు నేరేడు కొండ్రాయ స్వామి ఆలయానికి 700 సంవత్సరాల చరిత్ర కలిగి తాత ముత్తాతల నుండి నేటి వరకు స్వామివారి మూల విరాట్ కు పూజలు నిర్వహిస్తున్నామని ఆలయానికి మాన్యం భూములు సైతం కలిగి ఉండి ఎండోమెంట్



పరిధిలోకి వచ్చిందని కొందరు ప్రసిద్ధి చెందిన నేరేడు కొండ్రాయ స్వామి ఆలయం పేరుతో మాన్యం భూములను ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని తాసిల్దారు శ్రీనివాసులకు ఫిర్యాదు చేయగా ఆయన వెంటనే స్పందించి ఎండోమెంట్ పరిధిలోని నేరేడు కొండ స్వామి అందరికీ దేవుడేనని ఆయన మాన్యం భూములను అన్యాక్రాంతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. చేతనైతే నేరేడు కొండ్రాయ స్వామి ఆలయ అభివృద్ధికి సహకరించాలని మాన్యం భూములను ఆక్రమించాలని చూస్తే సహించేది లేదని స్వామి భక్తులు విలేకరులకు తెలిపారు.

# విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఇంటర్వ్యూలకు సిద్ధం కావాలి



## మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీలో ప్రత్యేక అతిథి ఉపన్యాసం

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) విభాగము వారు శుక్రవారం యూనివర్సిటీలోని ఐ.ఐ.ఐ.సి వారి ఆధ్వర్యంలో రియల్ వరల్డ్ ప్లేస్‌మెంట్ స్ట్రాటజీస్ ఫర్ సక్సెస్ అనే అంశంపై అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిట్స్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థి మరియు అరిష్ట నెట్వర్క్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,పూణేలో క్లౌడ్ సాఫ్ట్వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్న మోదీన్ రషీద్ అహమ్మద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ ఇంటర్వ్యూలకి ప్రతి ఒక్కరు వారి స్కిల్స్ ను పెపొందించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయనన్నారు. ఇంట ర్వ్యూలలో పాల్గొనే ప్రతి విద్యార్థి ముందుగా కంపెనీకి సంబంధించిన సమచారాన్ని అధ్యయనం చేసి, ఇంటర్వ్యూలో అడిగే ప్రశ్నలకి జవాబులు చెప్ప డానికి సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. ఇంటర్వ్యూ షెడ్యూల్ కు పదినిమిషాల ముందే విద్యార్థి హాజరవ్వాలని,మొదటి ఇంప్రెషన్ బెస్ట్ ఇంప్రెషన్ కావున ఇంటర్వ్యూయర్ భావనలో అది కలిగేలా నడుచుకోవాలన్నారు.ప్రతి విద్యార్థి ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో వ్యవహరించాలని, సబ్జెక్టు మీద మంచి పట్టును ప్రదర్శించాల న్నారు.వాస్తవ ప్రపంచ ప్లేస్‌మెంట్ వ్యూహాలు కెరీర్ విజయానికి కీలకమైనవని,విద్యార్థులకు ఆచరణాత్మక అనుభవం, నైపుణ్య అభివృద్ధి మరియు విలువైన పరిశ్రమ సంబంధాలు పెంపొందించుకోవాలని ఆయన అన్నారు.ఈ వ్యూహాలలో నియామకాలకు సిద్ధం కావడం,నెట్‌వర్క్‌లను నిర్మించడం మరియు ప్రొఫెషనల్ సెట్టింగ్‌లలో దోహదపడటానికి అవకాశాలను చురుకుగా వెతకడం వంటి చురుకైన దశలుఉంటాయన్నారు.ఇంటర్వ్యూలో బాడీ లాంగ్వేజ్ కూడా ఎంతో ప్రాధాన్యతను సంతరించు కుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ చొక్కనాథన్,కో-ఆర్డినేటర్ ఎస్తర్ మేరిలిన్, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు వదిలేసి అరెస్టులకు కుట్రలు

**కలకడ, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసి కేవలం వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలను అరెస్టు చేయడం కోసం కుట్రలు పన్నుతుందని వైఎస్ ఆర్సిపి పీలేరు నియోజకవర్గ మైనార్టీ శాఖ అధ్యక్షులు కేఎస్ మస్తాన్ అహ్మద్ అన్నారు. కలకడలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కోటమే ప్రభుత్వం ఎన్నికల్లో హామీల్లో ఇచ్చిన మేరకు సూపర్ సిక్స్ అమలు పూర్తయిందా అన్నారు వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలను భయపెట్టి కేసులు పెట్టి అక్రమంగా అరెస్టు చేసినంత మాత్రాన పగలు ప్రతీకారాలు పెరుగుతాయి తప్ప అభివృద్ధి జరగదు అన్నారు ఎక్కడికి వెళ్లినా జగనన్న జగన్ కోసం క్యూ కడుతున్నారు తప్ప ప్రభుత్వం ఎక్కడా మంచి పేరు లేదన్నారు ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథన్ రెడ్డి అరెస్టుతో అన్ని వర్గాల్లో చర్చ మొదలైందని ఇది తీవ్ర మనస్థాపానికి గురి చేస్తుందన్నారు ఒక పార్లమెంట్ సభ్యునికి కల్పించే కనీస సౌకర్యాలు లేకుండా చేయడం దారుణమన్నారు వైఎస్ ఆర్సిపి మాజీ మంత్రులపై మాట్లాడే వారిపై అక్రమ కేసులు నమోదు చేయడం గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కేవలం కేసులు నమోదుపై ఉన్న శ్రద్ధ కోటను నేతలు అభివృద్ధిపై పెట్టాలని అన్నారు ప్రతి వారం రాష్ట్ర ప్రభుత్వం చేసే అప్పులకు మాజీ మంత్రులు అడిగే ప్రశ్నలకు సమాధానాలకు కూడా చెప్పకుండా దందాలపర్వం కొనసాగుతుందనిఇదిమంచి పద్ధతి కాదన్నారు.



# శెటెం రామకృష్ణయ్య 31వ వర్ధంతి సందర్భంగా పేదలకు అన్నదానం

- రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు
- ఎన్జీవో సంఘం తాలూకా అధ్యక్షులు ఎస్. వి. రమణ



**రాజంపేట,మేజర్‌న్యూస్:** ఆకలితో అల్లాడుతున్న పేద ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు తమ వంతు లక్ష్యంగా కీర్తిశేషులు శెటెం రామకృష్ణయ్య 31వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణ కేంద్రంలోని అన్నా క్యాంటీన్ వద్ద వారి తనయుడు ఎన్జీవో తాలూకా సంఘం అధ్యక్షులు శెటెం వెంకటరమణ ఆధ్వర్యంలో ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు పూటలా పేదలకు అన్నదానం చేసేందుకు టోకెన్లు అందజేసి అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తండ్రి శెటెం రామకృష్ణయ్య జ్ఞాపకార్థం తమ వంతు సహాయంగా పేదలకు ఉచితంగా అన్నదానం చేయడం జరిగింది అన్నారు. రానున్న రోజుల్లో కూడా ఆయన జ్ఞాపకార్థం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చిట్వేల్ రవికుమార్ పాల్గొన్నారు

# భద్రావతి భావనారాయణ ఆలయంలో శ్రావణమాస పూజలు



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం మాధవరం-1 ఎస్.కే.ఆర్ నగరులోని శ్రీ భద్రావతి భావనారాయణ స్వాములవారి ఆలయంలో శుక్రవారం శ్రావణమాసం తొలి రోజు సందర్భంగా పలు విశేష పూజలు జరిగాయి.వేదపండితులు గణపతి పూజ,గణపతి హెూమం,నవగ్రహ పూజ, నవగ్రహఅభిషేకం,నవగ్రహహెూమం,అష్టలక్ష్మీహెూమం,భావనారుషి హెూమం,మహాపూర్ణాహుతిహెూమంనిర్వహించారు.భక్తులుఅధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# కుమార్తె జన్మదినం సందర్భంగా అన్నదానం



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** బి.కొత్తకోట పట్టణంలోని 108 పైలెట్ రాజు తనగారాలపట్టినిహారికజన్మదినాన్నిపురస్కరించుకొని శుక్రవారం వాయల్పాడు పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి దేవి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పైలెట్ రాజు మాట్లాడుతూ తన కుమార్తె జన్మదినాన్ని నిరాడంబరంగా జరుపుకొని, అందుకయ్యే ఖర్చుతో శ్రీ చౌడేశ్వరి దేవి వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఒకపూట భోజనం ఏర్పాటు చేయడంజరిగిందన్నారు.దీంతోతనకుమార్తెఎంతో సంతోషించిందన్నారు. పిల్లల్లోచిన్నప్పటినుండేసేవాదృక్పథాన్నిఅలవరచుకునేలాచేయడం తల్లిదండ్రుల బాధ్యత అన్నారు.సమాజంలో అభాగ్యులను, నిరాదరణకు గురైన వారిని మానవతా దృక్పథంతో ఆదరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.





## ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేసిన ఎంపీడీవో

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని మండల అభివృద్ధి అధికారి హరి నారాయణ తహశీల్దార్ ప్రదీప్ అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రిలో సందర్శించిన సమయంలో 49 మంది ఓపి రోగులు ఉన్నారని, మందులు తప్పనిసరి చెక్‌లిస్ట్ స్టాక్‌లో అందుబాటులో ఉన్న 172లో 169 (అమోక్సిసిలిన్మా 375, అజిత్రోమైసిన్, సెలిక్సిమ్ 100 %ఎస్త్ర% అందుబాటులో లేదు) పరిశీలించామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాలుగు లాట్రిన్లు పనిచేస్తున్నాయి 3 పనిచేయడం లేద న్నారు. ఆరు పడకల గదులు శుభ్రంగా ఉన్నాయని తెలిపారు. ఇద్దరు సాధారణ వైద్యులలో నేడు ఒక వైద్యుడు ఉన్నారు, ఒక వైద్యుడు రాయచోటిలో సమావేశానికి హాజం ˇయ్యారని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (కాంపౌండ్ ప్రాంగణంలో) శుభ్రపరచడం అవసరం, ఒక స్వీపర్, ఒక స్టాఫ్ నర్స్ మరియు ఒక నైట్ వాచ్ మెన్ అత్యవసర అవసరం ఉందని, రెండు రోజుల క్రితం బోర్ మోటార్ మార్చబడింది కావున నీటి సమస్య లేదని, లేబర్ రూమ్ బాత్రూమ్ తలుపు మరమ్మతు చేయాలి అని, ఈ రోజు నిర్వహించిన 54 రకాల అన్ని పరీక్షలు, కొలెస్ట్రాల్, సీరం, ట్రైగ్లైక్రైడ్స్, బ్లడ్ యూరియాజ్, ఎస్‌జిఓటి, సీరం కాల్షియం, సీరం లైపోస్, సీరం ఎలక్ట్రోలైట్స్, ఎస్పార్ ప్యాక్, ఈడిటిఏ ట్యూబ్స్, సీరం రెడ్ వైల్స్ ట్యూబ్స్ టెస్ట్ కిట్లు అందుబాటులో లేవుఅని, జె ఎస్ ఎస్ కె ఫండ్ 60,514 అందుబాటులో ఉంది ఎన్బిసిసి ఓపె క్స్ ధర 10,000 సమయంలో అందుబాటులో ఉందని ఆసుపత్రిలో మరి కొన్ని మరమ్మత్తులు చేపట్టాల్సి ఉందని, పూర్తి స్థాయిలో త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జాహ్నవి రెడ్డి, మరియు సిబ్బంది ప్రసాద్, ఖాదర్ బాషా, శంకర్, ప్రీతి, మధుసిని తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ రూపానందా : చంద్రబాబు చే ప్రశంసలు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలో అభాగ్యులు ముఖ్యమంత్రికి దరఖాస్తు చేసుకున్న బాధితులకు ఇంటి వద్దకే వెళ్లి చెక్కులను అందజేయడం ఎంతో సంతోషాన్నిచ్చిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మక్కా రూపానంద రెడ్డిని ప్రశంసించినట్లు తెలిసింది. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంలో అనతి కాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుడా చైర్మన్ గా అదనపు బాధ్యతలు ఇచ్చి తన క్యాండిట్‌కి ఎమ్మెల్యే పదవి ఇచ్చి విప్ ను చేసుకోవడం రైల్వే కోడూరు చరిత్రలో అరుదైన రికార్డును మక్కా రూపానంద



రెడ్డి సొంతం చేసుకున్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం ముఖ్యమంత్రి వస్తాయా, రావో అన్న అనుమానంతో అభాగ్యులు నిరాశతో ఎదురు చూసేవారని అయితే ప్రస్తుత బాధ్యతలు రూపా నంద రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి బాధితునికి చెక్కులను మంజూరు చేయించి ఇంటి వద్దకే వెళ్లి వారికి అందజేయడంతో నియోజకవర్గంలో ఎంతోమంది అనారోగ్య బాధితులకు ముక్కా రూపానంద రెడ్డిని ఆకాశానికి ఎత్తుతున్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమాలు చేపడుతున్న ముక్కా రూపానంద రెడ్డిని నియోజవర్గంలో ప్రత్యేక గుర్తింపు కలిగి ఉండడంతో ఈ సమాచారం తెలుసుకున్నముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారంసాయంత్రంముఖ్యమంత్రి కార్యాలయం నందు ముక్కా రూపానందరెడ్డిని వెల్డన్ మిస్టర్ రూపానందా అంటూ ప్రశంసలు కురిపించారు.

## అభివృద్ధి,సంక్షేమానికి ఎమ్మెల్యే జహా తొలి ప్రాధాన్యత

– టిడిపి నాయకులు జెసిబి వేణు ప్రశంసలు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమమే మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా నినాదమని పొన్నీటిపాళ్యం పంచాయతీ టిడిపి నాయకులు జెసిబి వేణు ప్రశంసించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ పొన్నిటిపాళ్యం పంచాయతీలో గురువారం ఎమ్మెల్యే నేతృత్వంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని, అడుగడుగునా ఆపూర్వ స్వాగతం లభించిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల అమలు తీరు, సంక్షేమ పథకాల లబ్ధిపై ప్రజల అభిప్రాయం తెలుసుకోవడం జరిగిందన్నారు. కూటమి పాలన అద్భుతంగా ఉందని ప్రజలు ఎమ్మెల్యేకి తెలియజేయడంతో ఆయన పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఇకపోతే పొన్నిటిపాళ్యం పంచాయతీ అభివృద్ధికి ఎమ్మెల్యే జాహా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పనకు అధిక నిధులు కేటాయిస్తున్నాని కొనియాడారు. ఎమ్మెల్యే సహాయ సహకారాలతో మున్ముందు పంచాయతీని మరింత అభివృద్ధి చేస్తామని, ఇటువంటి నాయకుడి సారథ్యంలో పనిచేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కృష్ణప్ప, కె. రెడ్డెప్ప, హర్ష రెడ్డి, జీవి నాయుడు, సద్దల చెంద్రాయుడు, ఈశ్వర్ నాయుడు, కే. శ్రీనివాసులు పెద్దఎత్తున పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల వద్ద కుప్పల తిప్పలుగా చెత్త

ఏమీ పట్టనట్టు ప్రభుత్వ కార్యాలయాలు అధికారులు

**చిట్వేలు, మేజర్‌న్యూస్ :** ఎక్కడ పట్టినా చెత్త ఇది ఎక్కడి చోద్యం ఇది ప్రభుత్వ కార్యాలయ ఆవరణల లేకపోతే డంపింగ్ యార్డ్ చేసే ప్రదేశం అనుకుంటున్నారా పప్పులో కాలేసినట్టే ఇది ఎక్కడో కాదు చిట్వేలి నడిబొడ్డున తాసిల్దార్ కార్యాలయము, ఎంపీడీవో, ఎంఈఓ, ఉపాధి హామీ, వెలుగు, సచివాలయం టు, ప్రధాన కార్యాలయాన్ని ఉండే చోటు కంపు కొడుతూ చెత్తతో నిండి ఉన్న దృశ్యాలు కంటబడుతున్నాయి. మరికొన్ని కార్యాలయాల వద్ద అయితే ప్రజలు కార్యాలయాల వద్దకు వచ్చి వినతులు ఇచ్చిన పత్రాలు కూడా దర్శనమిస్తున్నాయని ఆ ప్రాంతాన్ని చూసిన ప్రజలే అంటున్నారు. గ్రామపంచాయతీ వారు కార్యాలయాలకు వచ్చే వారికి త్రాగునీటి వసతి చూపించిన అక్కడ మాత్రం మూత్రం పోసే ప్రదేశంగా మారిపోయింది. ఏ ఒక్క ఆ ప్రధాన కార్యాలయాలు అధికారి వీటిపై చొరవ చూపరు ఎందుకు ఆ నిర్లక్ష్యమని కార్యాలయాల వద్దకు వచ్చే ప్రజలే ప్రశ్నించే పరిస్థితి ఏర్పడింది. మాకెందుకులేని ఒక్కొక్క అధికారి అనుకుంటూ పోతున్నారే తప్ప వీటిపై దృష్టి పెట్టి శుభ్రపరుద్దామన్న కనీస ధర్మాన్ని కూడా పాటిం చలేదని ప్రజలు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెత్త విషయంలో ప్రత్యేక చొరవ చూపుతూ స్వచ్ఛ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని అధికా రులకు ప్రభుత్వం చెబుతున్న నిమ్మకు నీరెట్టున్నట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఏ ఒక్క కార్యాలయం వద్ద అయినా ఆయా కార్యాలయాల పరిపాలన అధికారి చొరవ చూపివారి వారి కార్యాలయాల చుట్టుప్రక్కల ఏమున్నాయని కనీస ధర్మం కూడా చెత్తపై చూపక పోవడంతోనేచెత్తచెదారం పేరుకుపో తుందని కార్యాలయాలకువద్దకువచ్చేప్రజలు మాట్లాడుకోవాలి చర్చనీయాంసంగా మారింది ఇకనైనా వీటిపై దృష్టి పెట్టి ప్రధాన కార్యాలయాల వద్ద చెత్తాచెదారంలేకుండా దోమలను ఉత్పత్తి కాకుండా కార్యాలయాలవద్దకువచ్చేప్రజలకు మంచి వాతావరణాన్నిఏర్పాటు చేస్తారని ప్రజలు కోరుతున్నారు.



## భద్రకాళి ఆలయంలో శ్రావణ మాస పూజలు

ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు



**చిట్వేలి, మేజర్ న్యూస్ :** చిట్వేలి మండల కేంద్రంలోని పాత చిట్వేలి కోటలో వెలసిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి, ఆలయంలో శుక్రవారం, శ్రావణ మాస పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజామున నుండిభక్తులుతండోప తండాలుగా ఆలయానికి చేరుకొని అమ్మవారి అభిషేకాన్ని తిలకించారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన మహిళల చేత అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాన్ని ఆలయ ప్రధానఅర్చకులుచేయించారు. అభిషేకమనంతరంశాంతిరూపంలో అమ్మ వారుప్రత్యేకఅలంకారంలోభక్తులకుదర్శనభాగ్యంకలిగింది. మహా మంగళˇహారతి తీర్థప్రసాదాల వినియోగాన్ని ఆలయ నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## భువనేశ్వరి శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి ప్రత్యేక పూజలు



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** మండల నడిబొడ్డున వెలసిన అత్యంత పురాతన మైన భువనేశ్వరి శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి, ఆలయంలో శ్రావణ మాస పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భువనేశ్వరి దర్శించిన సస్య శ్యామలం ప్రసాదిస్తుందన్న శ్యామలాంబ తల్లిని దర్శించుకునేందుకు మహిళలు ఆలయానికి విచ్చేసి స్వామి అమ్మవార్ల కైకర్యాలను తిలకించారు. శ్రావణమాసం మొదటి శుక్రవారం, కావడంతో విశేషంగా మహిళలు ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు సురేంద్ర శర్మ, పవన్ శర్మలు, చూడ ముచ్చటగా అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు తీర్థప్రసాదాల వినియోగాన్ని ఆలయ నిర్వహకులు ఏర్పాటు చేశారు.

## పందుల నివారణ చర్యలు చేపట్టిన పంచాయతీ కార్యదర్శి

**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట పంచాయతీలో పందుల బెడద ఎక్కువ కావడంతో ప్రజలు ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి సుధాకర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఒంటిమిట్టలో పందులను విచ్చలవిడిగా గ్రామంలో వదిలిపెట్టి తమకు అవసరమైనప్పుడు పందుల యజమానులు వలవేసి పట్టుకుని దూరప్రాంతలకు అమ్ముకునేవారు. ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి పందుల యజమానులకు నోటీసులు ఇవ్వడం జరిగింది పందుల వలన ప్రజల్లో అనేక రకాల జబ్బులు వస్తున్నాయని మరియు మెదటివాపు జబ్బు అంటుకునే ఎక్కువగా ఉన్నాయని, పందుల యజమానులచే పందులు పట్టించి తీసుకెళ్లాలని తెలిపారు. గతంలో నోటీసులు ఇచ్చిన పందుల యజమానులు ఖాతరు చేయలేదని, ఇప్పుడు ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పందుల యజమానులకు కఠిన చర్యలు తప్పవని ఆదేశించడంతో వెంటనే స్పందించి పందుల యజమానులు వారే స్వయంగా వచ్చి పందులను పట్టుకుని తీసుకెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట వీఆర్వో. అంజయ్య పంచాయతీ కార్యదర్శి సుధాకర్. పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# బొప్పాయి రైతులకు గిట్టుబాటు ధర చెల్లించాలి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజక వర్గంలో బొప్పాయి రైతులకు కనీసం 25 రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఏఐకేఎస్ అనుబంధం, మండల కన్వీనర్, సి సుభాన్, విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. వ్యాపారస్తులు, మధ్య దళారులు, ప్రారంభంలో 16 రూపాయలు, పెట్టి, సిండికేట్ ఐ, రోజు రోజుకి ధర తగ్గించుకుంటూ,13 రూపాయలకు, చేశాం న్నారు. రైతులు ఏడాది పంటకి, పెట్టిన పెట్టుబడి రావడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర కోసం, చిట్వేల్ ,కోడూరులో, బొప్పాయి రైతులు, చేస్తున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. రైతులు విత్తనాలకే, లక్షల్లో ఖర్చు చేస్తున్నారన్నారు. దుక్కెలు, కూలీలు, ఎరువులు, ట్రాన్స్పోర్ట్, ఏడాది పాటు, మధ్య దళారులు దగ్గర, వడ్డీకి తేవడం, వారికే సరిపేయాలని కండిషనర్ తో, సిండికేట్ఐ, ధర తగ్గిస్తున్నారు అన్నారు, అనంతపురం, పీలేరులో, 30రూపాయలు ధర పలుకుతుంటే, కోడూరులో మాత్రం, అతి ఘోరంగా, 13 రూపాయలకు, దళారులు కొనుగోలు చేస్తున్నారన్నారు. సూటు పేరుతో, టన్నుకి, 100 కేజీలు తీసివేయాలన్నారు. విపరీతమైన దోపిడీ కారణంగా, రైతులు మోసపోతున్నారు అన్నారు. గత ఏడాది, ఇదే విధాన కొనసాగితే, సిఐటియు ఆందోళన చేసి, కలెక్టరు జాయింట్ కలెక్టర్, మార్కెట్ అధికారులతో, మీటింగ్ వేసి, గిట్టుబాటు ధర కల్పించాలని, ఆదేశించారు. కానీ అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చూసుకుని, మేలు రకం, ఢిల్లీ కటింగ్, కనీసం 25 రూపాయలు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కోడూరు నియోజకవర్గంలో, గురువారం నుండి రైతులతో స్వచ్ఛందంగా, కోతలు నిలిపివేసి, సమ్మె చేస్తున్నారని,వారికి సిఐటియు, ఏపీ రైతు సంఘం, సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జాన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# నా పొలాన్ని ఆక్రమించారు...ఆడకూతుర్ని ఆదుకోండి

**– కూటమి ప్రభుత్వానికి ఓ రైతు వేడుకోలు**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : నా పొలాన్ని మా అన్న కుమారుడు ఆక్రమించాడు.నాకు న్యాయం చేయండి అంటూ ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.శుక్రవారం మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు మీడియాతో మాట్లాడుతూ రామసముద్రం మండలం,చెంబకూరు పంచాయతీ,బలిజపల్లెకు చెందిన గజ్జల కృష్ణప్పకు 156/2,165,166,162 సర్వే నెంబర్లలో 2.5 ఎకరాల వ్యవసాయ పొలం ఉంది.ఇతనికి ముగ్గురు కుమార్తెలు మహేశ్వరి, మంజుల,సావిత్రి ఉన్నారు.కాగా గజ్జల కృష్ణప్ప భార్య నారాయణమ్మతో కలిసి పదేళ్ల క్రితం మదనపల్లె మండలం కొత్తవారిపల్లిలో ఉన్న అత్తగారింటికి ఇల్లరికం వెళ్లిపోయారు.అక్కడే ఉంటూ కూలినాలి చేసుకుంటూ జీవనం చేసేవారు.అయితే కృష్ణప్ప వెళుతూ వెళుతూ తిరిగి వచ్చినప్పుడు స్వాధీనం చెయ్యమని చెప్పి తన అన్న గజ్జల వెంకటరమణ,అతని కుమారుడు గజ్జల శీతప్పలకు పొలాన్ని అప్పజెప్పి వెళ్లాడు.అప్పటి నుండీ వారు కృష్ణప్ప పొలాన్ని సాగు చేసుకు నేవారు.ఇదిలా ఉండగా గత రెండేళ్లుగా కృష్ణప్ప గుండెజబ్బు బారినపడి ఆసుపత్రి చుట్టూ తిరుగుతున్నాడు. దీంతో ఇక తనకు ఆసరాగా ఉన్న తన వ్యవసాయ భూమిని సాగు చేసుకోవడానికి కుమార్తెలతో కలిసి స్వగ్రామానికి వెళ్ళాడు.అయితే అన్న వెంకటరమణ అతని కుమారుడు శీతప్పలు పొలంలోకి రానివ్వకుండా ఈ పొలం తమ అధీ నంలో ఉందని,నీకు సంబంధం లేదని దౌర్జన్యానికి తెగబడ్డారు.సీతప్పకు ఉన్న రాజకీయ, అధికార పలుకుబడిని ఉపయోగిస్తూ తీవ్ర అన్యాయానికి ఒడిగడుతూ ఉన్నాడని బాధితుడు వాపోయారు. దీంతో కృష్ణప్ప కుమార్తెలు మహేశ్వరి,మంజుల,సావిత్రిలు తమ తండ్రి పేర ఉన్న భూ రికార్డులను పట్టుకుని అధికారులు చుట్టూ ప్రదక్షిణలు చేశారు.అమరావతిలో ప్రజా దర్బార్ లో ఫిర్యాదు చేయగా అక్కడి నుండీ రామసముద్రం మండలానికి రెఫర్ చేశారని రెవెన్యూ అధికారుల వద్దకు వెళితే రికార్డులు మీ పేరిటే ఉన్నాయి కద పొలంలోకి వెళ్లాలని సూచించారన్నారు.ఆ దిశగా ప్రయత్నం చెయ్యగా తమపై శీతప్ప దాడి చేశారని అనంతరం పోలీసులకు తమ గోడు చెప్పుకుంటే మేము సహాయం చెయ్యలేమని తెగేసి చెప్పినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు ఎవరూ కూడా తమకి న్యాయం చేయకపోగా శీతప్ప రాజకీయ బలానికి అధికారులు సైతం తనవైపే నిలబడడంతో పోలీసుల అండతో శీతప్ప వారిని పొలంలోకి రానివ్వక పోవడంతో తమకు దిక్కెవరంటూ మీడియా ముందు తమగోడును వెల్లబోసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఆడబిడ్డలకు న్యాయం చేస్తుందన్న నమ్మకం తమకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి లోకేష్ లు స్పందించి తమకు న్యాయం చెయ్యాలని కోరారు.కోర్టుకు వెళ్లే స్తోమత తమకు లేదని,తమ తండ్రి పేరిట ఉన్న భూ రికార్డులను పరిశీలించి తమ భూమిని తమకు ఇవ్వాలని కన్నీటి పర్యంతం అయి అర్థిస్తున్నారు. మదనపల్లె సబ్ కలెక్టర్,జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాల్సిందిగా నిరీక్షిస్తున్నామన్నారు.

# హంద్రీ – నీవాను బహుదాకు అనుసంధానం చేయాలి

**– మదనపల్లి – నిమ్మనపల్లికి డబుల్ రోడ్ వేయాలి – సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి డిమాండ్**



**మదనపల్లి టౌన్,మేజర్‌న్యూస్** : మదనపల్లి నుండి నిమ్మనపల్లి రోడ్డు అత్యంత ప్రమాదకరంగా మారిందని,ఈ రోడ్డుపైన రోజువారి తిరిగే ప్రయాణికులు అనేక ప్రమాదాలకు గురవుతున్నారని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి అన్నారు.శుక్రవారం సిపిఐ నిమ్మనపల్లి మండల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ ప్రభుత్వాలు,పాలకులు మారిన నిమ్మనపల్లి రోడ్డు అభివృద్ధికి నోచుకో లేదని, పాలకులకు నిమ్మనపల్లి రోడ్డు ఎన్నికల ఎజెండాగా మాత్రమే కనిపిస్తోందన్నారు.హంద్రీ–నీవా నీటిని బహుదా ప్రాజెక్టుకు అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు.ఈ ప్రాంతంలో ఉన్న చెరువులు హంద్రీ –నీవా నీటితో నింపి రైతులకు సాగునీరు అందించాలన్నారు. ఎన్నికల సందర్భంగా నాయకులు ఈ ప్రాంతానికి అనేక హామీలు ఇస్తారని,అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను గాలికి వదిలేస్తున్నారన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మదనపల్లి నుండి నిమ్మనపల్లి వెళ్లే రోడ్డునుడబుల్‌రోడ్డుగామార్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలోసిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు మాధవ్,రెడ్డి శేఖర్,మండల నాయకులు నరేష్,శ్రీరాములు,సలీం బాషాలు పాల్గొన్నారు

# ఎర్రచందనం కేసుల ప్రత్యేక కోర్టు ప్రాసిక్యూటర్‌గా అమర నారాయణ

**– ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : ఎర్రచందనం అక్రమ రవాణా కేసులకు విచారణ చేపట్టే తిరుపతి ప్రత్యేక న్యాయస్థానానికి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది ఆలుగూరి అమర నారాయణను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది.ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ న్యాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.చిత్తూరు జిల్లా బి.కొత్తకోట మండలంలోని గట్టు గ్రామంలో జన్మించిన అమర నారాయణ గత 30 సంవత్సరాల నుండి మదనపల్లె కోర్టులో న్యాయవాదిగా సేవలు అందిస్తున్నారు.తన న్యాయవృత్తిలో ఎంతో నైపుణ్యాన్ని ప్రదర్శించి అనేక కేసుల పరిష్కారంలో ముఖ్యపాత్ర వహించారు.అమర నారాయణ ప్రస్తుతం జనసేన లీగల్ సెల్ చిత్తూరు జిల్లా చైర్మన్‌గా కొనసాగుతున్నారు.అలాగే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు లీగల్ అడ్వైజర్‌గా కూడా పనిచేస్తున్నారు.తన సమర్థత, నిజాయితీ,న్యాయవిధానాల పట్ల ఉన్న అంకితభావం ఆయనకు ఈ పదవిని తెచ్చిపెట్టినట్టు న్యాయ వర్గాలుఅభిప్రాయపడుతున్నాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకుఈఅవకాశంకల్పించినఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి,జనసేన అధినేత పవన్ కళ్యాణ్,అడిషనల్ అడ్వొకేట్ జనరల్ సాంబశివ ప్రతాప్, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన స్పష్టం చేశారు.